TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440

RNI: TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 12 | 1 - 4 - 2024 సోమవారం | పేజీలు : 6 | వెల.4/-


# డేంజర్ బెల్స్!

## ఉక్కపోతకు ఊపిరాడట్లే



**గ్రేటర్‌లో అత్యధిక విద్యుత్ వినియోగం 67.97 మిలియన్ యూనిట్లు**

**ప్రస్తుతం 79.48 మిలియన్ యూనిట్ల రికార్డు స్థాయిలో వినియోగం**



- ఆరంభంలోనే అదరగొడుతున్న ఎండలు
- ఇంకా టెంపరేచర్లు పెరుగుతాయంటున్న వాతావరణ శాఖ
- ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక జారీ
- విరామం లేకుండా నడుస్తున్న కూలర్లు, ఏసీలు
- పీక్ స్టేజీకి చేరిన విద్యుత్ డిమాండ్
- తాగునీటి సమస్యలూ ప్రారంభం
- ఎలాంటి ఇబ్బందులు రానియొద్దు
- ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ అత్యవసర సమీక్ష

హైదరాబాద్,

తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. హైదరాబాద్ నగరంలో మూడు నాలుగు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగాయి. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లో విద్యుత్ వినియోగం కూడా రికార్డుస్థాయిలో పెరిగింది. మార్చి నెల మొదటి వారం నుంచే ఎండలు మాడు పగలగొడుతున్నాయి. మే నెల రాకముందే రాష్ట్రంలో విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. గతేడాది మే నెల మధ్యలో వాడిన విద్యుత్ వినియోగం ఈ ఏడాది మార్చి నెలలోనే వినియోగించినట్టు అధికారులు చెబుతున్నారు. మార్చి 8వ తేదీనే 15, 623 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగింది.

**తాగునీటికి కష్టాలు షురూ..**

ఇక పలు ప్రాంతాలను నీటి ఎద్దడి పట్టి పీడిస్తోంది. రాష్ట్రంలో పలు చోట్ల ప్రజలు తాగునీటి సరఫరా సక్రమంగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో విద్యుత్, తాగునీటి అవసరాలపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. ఇందులో భాగంగా విద్యుత్, తాగునీటి అవసరాల్లో ఇబ్బందులు తలెత్తకుండా సీఎం సచివాలయంలో రెండు అంశాలపై సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూలు విడుదల కావటం, కోడ్ అమల్లోకి రావటంతో విద్యుత్, తాగునీటిపై అప్రమత్తంగా ఉండాలని సీఎం ఉన్నతాధికారులను ఆదేశించారు. వేసవి వేళ విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉండటంతో పాటు కొన్నినెలలుగా వర్షాల్లేక ప్రాజెక్టుల్లోనూ నీరు డెడ్ స్టోరేజీకి చేరుకుంటోంది. ఈ నేపథ్యంలో ఎండాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై సీఎం దిశానిర్దేశం చేశారు.

**విద్యుత్ సరఫరాపై 24/7 పర్యవేక్షణ..**

గ్రేటర్‌లో విద్యుత్ సరఫరా తీరుపై ప్రతి రోజు ఉదయం 8:30 గంటలకు అన్ని జోన్లు, సర్కిళ్ల పరిధిలోని సీజీఎంలు, ఎస్‌ఈలతో సీఎండీ ముషారఫ్ ఫరూఖీ టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. రోజు విద్యుత్ డిమాండ్, సరఫరాలో విద్యుత్ అంతరాయాలు, సిబ్బంది హాజరు వంటి నివేదికలు పరిశీలిస్తున్నారు. దీనికి తోడు సమస్యాత్మక ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటనలు చేస్తున్నారు.

**ఫ్యూజ్ ఆఫ్ కాల్ వ్యవస్థ బలోపేతం...**

అంతరాయం లేని విద్యుత్ సరఫరా కోసం ఫ్యూజ్ ఆఫ్ కాల్ (ఎఫ్‌ఓసీ) కార్యాలయాల బలోపేతం కోసం సీబీడీ లైన్స్ వంటి ఇతర విభాగాలను ఏకీకరణ చేసి ఆపరేషన్ అసిస్టెంట్ ఇంజినీర్లకు బాధ్యతలు అప్పగించారు. గ్రేటర్ పరిధిలోని 212 సెక్షన్ స్థాయి ఎఫ్‌ఓసీల్లో దాదాపు 800 మంది సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటున్నారు. దీనికి తోడు పీక్ అవర్స్ ముగిసే వరకు ప్రతి రోజు 9 గంటల వరకు విధుల్లోనే అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉండేలా సీఎండీ ఆదేశించారు. వారానికి ఒకసారి సీజీఎం, ఎస్‌ఈలు విధిగా బస్తీల్లో, కాలనీల్లో పర్యటించాలని ఆదేశించారు.

**వడగాలుల ముప్పు!**

చిగురాకైనా ఊగక.. ఉక్కపోతతో అల్లాడి పోతున్నారు ప్రజలు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పరిస్థితి ఇదే విధంగా ఉంది. ఎండలతో పాటు వడగాలులు కూడా వీస్తున్నాయి. ఈ క్రమంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఏపీలో 31 మండలాల్లో వడగాల్పులు వీచినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. తెలంగాణలోనూ ఎండలు మండిపోతున్నాయ్. మరో ఐదురోజులో ఉష్ణోగ్రతలు 23 డిగ్రీల మేర పెరిగే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఏప్రిల్ 1వ తేదీ తర్వాత ఎండల తీవ్రత పెరగడంతో పాటు, వడగాల్పులు కూడా తీవ్రంగా వీస్తాయని హెచ్చరించింది. ఏప్రిల్ 1, 2 తేదీల్లో ఆదిలాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, వికారాబాద్, సూర్యాపేట, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో వడగాల్పులు వీస్తాయని వెల్లడించింది.



**అత్యధిక విద్యుత్ డిమాండ్..**

గతేడాది(2023) మే 19న 79.33 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం అత్యధిక రికార్డుగా నమోదైతే, ఈ ఏడాది మాత్రం మార్చి 28నే దాన్ని మించి నమోదైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. గతేడాది మార్చి నెలలో అత్యధిక విద్యుత్ వినియోగం 67.97 మిలియన్ యూనిట్లు మాత్రమే. గతేడాది మార్చి నెల సరాసరి విద్యుత్ వినియోగం 70.96 మిలియన్ యూనిట్లు. దాదాపు 22.7 శాతం పెరుగుదల నమోదైంది. ఈ సీజన్‌లో విద్యుత్ వినియోగం 90 మిలియన్లకు చేరే అవకాశం ఉన్నదని, డిమాండ్ ఎంత పెరిగినా తట్టుకునేందుకు గాను అదనపు లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర అసరమైన ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు.

**15శాతం పెరిగిన డొమెస్టిక్ విద్యుత్ వినియోగం**

ఎండలు మండుతుండడంతో పాటు వరుస సెలవులు కారణంగా అందరూ ఇంటిపట్టునే ఉండడంతో పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ వినియోగం పెరిగినట్టు తెలుస్తోంది. గ్రేటర్ హైదరాబాద్‌లో 15 శాతం డొమెస్టిక్ విద్యుత్‌ను అదనంగా వినియోగిస్తున్నారు. వ్యవసాయానికి కూడా విద్యుత్ డిమాండ్ అమాంతం పెరిగింది. చెరువులు, వాగులు ఎండిపోయాయి. నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులు విద్యుత్ మోటార్ల మీద ఆధారపడుతున్నారు. దీంతో రాష్ట్రంలో విద్యుత్ సరఫరాపై డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. రానున్న రోజుల్లో విద్యుత్ కు డిమాండ్ మరింత పెరిగే అవకాశాలున్నాయి. గతేడాది మార్చిలో గ్రేటర్ అత్యధిక విద్యుత్ వినియోగం 67. 97 మిలియన్ యూనిట్లు మాత్రమే. కాగా గత గురువారం గ్రేటర్ లో 79. 48 మిలియన్ యూనిట్ల రికార్డు స్థాయి విద్యుత్ వినియోగం నమోదు కావడం గమనార్హం.

# చెప్పు విసరడం భావ ప్రకటన స్వేచ్ఛే

- మాజీ డీజీపీ గౌతం సవాంగ్ వ్యాఖ్యల వీడియో వైరల్
- గతంలో చంద్రబాబుపై దాడి
- అది భావ ప్రకటన స్వేచ్ఛ అని వ్యాఖ్యానించిన సవాంగ్
- జగన్‌పై చెప్పు విసరడం కూడా భావప్రకటన స్వేచ్ఛేనంటూ నెటిజన్ల కామెంట్



గతంలో ఏపీ రాజధాని గ్రామాల్లో పర్యటించిన టీడీపీ అధినేత చంద్రబాబు వాహనంపై కొందరు దుండగులు కర్రలు, చెప్పులు విసిరారు. జడ్‌ప్లస్ కేటగిరీ ఉన్న చంద్రబాబుపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాల్సిన అప్పటి డీజీపీ గౌతం సవాంగ్.. అది దాడి కాదని, వారి భావ ప్రకటన స్వేచ్ఛ అని వ్యాఖ్యానించారు. అప్పట్లో ఆయన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. అయితే.. ఇప్పుడా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అనంతపురం జిల్లా పర్యటనలో ఉన్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని గుత్తిలో గుర్తు తెలియని వ్యక్తి ఒకరు చెప్పు విసిరారు. ఈ నేపథ్యంలో గతంలో గౌతం సవాంగ్ చేసిన వ్యాఖ్యల వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. జగన్‌మోహన్ రెడ్డిపై చెప్పు విసరడం కూడా భావ ప్రకటన స్వేచ్ఛ కిందికే వస్తుందని భాష్యం చెబుతున్నారు.

# పిఠాపురంలో పవన్ ప్రచారం వాయిదా!

## ఆకస్మికంగా టూర్‌లో మార్పు



- పిఠాపురం నుంచి హైదరాబాద్‌కు
- సోమవారం తిరిగి రానున్న జనసేనాని
- ఏప్రిల్ 12 వరకూ విస్తృత ప్రచారం

జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిఠాపురంలో రెండో రోజు ఆదివారం పర్యటనలో అనూహ్య మార్పు చోటు చేసుకుంది. ఈ సాయంత్రం హెలికాప్టర్‌లో హైదరాబాద్ కు పయనం కానున్నారు. తిరిగి సోమవారం ఉదయం పిఠాపురానికి రానున్నారు. కాగా, ఈరోజు పిఠాపురంలో జరగాల్సిన జనసేన, టీడీపీ కార్యకర్తల సమావేశం రద్దు అయినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ అనూహ్య మార్పునకు కారణాలేంటో తెలియరాలేదు. పవన్‌కళ్యాణ్ తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం గడ్డ నుంచి అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. అధికార వైసీపీ ఓటమే లక్ష్యంగా తన ఎన్నికల వ్యూహాన్ని ఉమ్మడి జిల్లా నుంచి మొదలుపెట్టారు. తాను పోటీ చేస్తున్న పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం వేదికగా అసలు సిసలు ఎన్నికల సమరశంఖం పూరించారు. అమ్మవారి ఆశీస్సులతో వారాహి వాహనమెక్కి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి జనాశీర్వాదం అందించాలని పిలుపునిచ్చారు.

**ఏప్రిల్ 12 వరకూ పవన్ ప్రచారం..**

కాగా, పవన్ కల్యాణ్ తొలి విడతలో దాదాపు 10 నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. శనివారం (మార్చి 30 వతేదీ) నుంచి ఏప్రిల్ 12 వరకు ఆయన పర్యటనలు ఉంటాయి. ఏప్రిల్ 2 వరకు ఆయన పిఠాపురంలో ఉంటారు. ఏప్రిల్ 3న తెనాలి, 4న నెల్లిమర్ల, 5న అనకాపల్లి, 6న యలమంచిలి, 7న పెందుర్తి, 8న కాకినాడ రూరల్ నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహిస్తారు. ఉగాది పర్వదినం సందర్భంగా 9న పిఠాపురంలో నిర్వహించే ఉగాది వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం 10న రాజోలు, 11న పి. గన్నవరం, 12న రాజానగరం బహిరంగ సభల్లో పాల్గొంటారు.

# కాశిరెడ్డి పల్లి మల్లన్న స్వామి జాతరకు విరాళం అందజేత

## విరాళం అందజేసిన ఎంపీపీ పాండు గౌడ్ జడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం



**మన సాక్షి గొంతుక : మర్కుక్ మార్చి 31**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం కాశిరెడ్డిపల్లి లోని మల్లన్న స్వామి జాతర ఉత్సవాల కోసం ఆదివారం కాశిరెడ్డిపల్లి వాసులకు ఎంపీపీ పాండు గౌడ్ జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం 10,000 రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని మల్లన్న స్వామి జాతర ఉత్సవాల కోసం మా వంతు విరాళం అందజేయడం జరిగిందని అన్నారు.

# మెడికల్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్, జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి



**మన సాక్షి గొంతుక షాద్ నగర్:-**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ లోని రామక్రిష్ణ థియేటర్ కాంప్లెక్స్ లో టాబ్లెట్ వన్ ఎం జి మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, చెన్నయ్య, తాండ్ర శ్రావణ్ రెడ్డి మైనారిటీ నాయకులు జమ్రుద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# యూసుఫ్ నగర్ ఎంపీటీసీ గుగ్గిళ్ల ప్రియాంక సురేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ లో చేరిక



**మన సాక్షి గొంతుక ప్రతినిధి, కోరుట్ల**

కోరుట్ల నియోజక వర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగారావు ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ల సురేష్ గౌడ్,యూసుఫ్ నగర్ ఎంపీటీసీ గుగ్గిళ్ల ప్రియాంక కాంగ్రెస్ పార్టీ లో చేరారు.జువ్వాడి నర్సింగ రావు కండువా కప్పి ఆహ్వానించారు. ఎంపీటీసీ గుగ్గిళ్ల ప్రియాంక మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారెంటీలు అమలు చేయడం ఆకర్షితులై జువ్వాడి నర్సింగ రావు వంద రోజులలో 15 కోట్ల రూపాయలు అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ లో చేరమని ,కోరుట్ల నియోజక వర్గ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని అన్నారు.వీరితో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు అచ్చ చంద్ర శేఖర్, ఎస్సీ అధ్యక్షులు కసవర్తి కళ్యాణ్. సోషల్ మీడియా కన్వీనర్ లింగంపల్లి ప్రణీత్ లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజాం మరియు యూసుఫ్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సేవారత్న బిరుదుతో సత్కారం అందుకున్న జనగామ అయ్యప్ప దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త రామిని శ్రీనివాసులు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

శ్రీ అయ్యప్ప స్వామి సేవార్థి ఐక్యవేదిక ఆద్వర్యంలో అయ్యప్ప స్వామివారి జన్మదిన వార్షికమహోత్సవం సంధర్బంగా తెలంగాణ రాష్ట్రములో అయ్యప్ప సమాజమునకు విశేష సేవలందించిన వారిని గుర్తించి అయ్యప్ప సేవారత్న బిరుదుతో సత్కరిస్తున్నారు.ఈ సందర్భముగా జనగామ అయ్యప్ప దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త రామిని శ్రీనివాసులు దాదాపుగా గత 30 సం.ల నుండి భక్తుల యొక్క సహాయ సహకారములచే జనగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో అనేక రకములైన అధ్యాత్మిక మరియు సామాజిక మరియు అన్నదాన సేవాకార్యక్రమాలు నిర్వహిస్తు దేవాలయాన్ని అభివృద్ధి పరుస్తు అయ్యప్ప సేవా సమాజం తరుపున కరోనా విపత్కర సమయములో 108 రోజులు అన్నదానం నిర్వహించి ఎంతో మందికి బాసటగా నిలిచిన రామిని శ్రీనివాసులు ని తెలంగాణ శ్రీ అయ్యప్ప స్వామి సేవార్ధి ఐక్యవేదిక వారు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పిఠాదీశ్వరులు జగద్గురు శ్రీ శ్రీ శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతి



స్వామివార్ల దివ్యామృత హస్తములచే అయ్యప్ప సేవారత్న బిరుదుతో సత్కరించారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఐ

**మన సాక్షి గొంతుక// చర్ల //**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బస్టాండ్ ఆవరణలో శ్రీ గణేష్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల రాకముందే ఎండల తీవ్రత బాగా ఉందని ఎండాకాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఆటో యూనియన్ కార్మికులందరూ కలిసి బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా చర్ల సి.ఐ. రాజు వర్మ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సి.ఐ. రాజు వర్మ మాట్లాడుతూ ఎండాకాలం ప్రజల దాహార్తిని తీర్చడానికి ఆటో యూనియన్ కార్మికులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం మంచి సేవా కార్యక్రమం అని ఆటో యూనియన్ కార్మికులందరినీ అభినందించారు. భవిష్యత్తులో కూడా ఆటో యూనియన్ కార్మికులు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై. టీ.వీ ఆర్. సూరి, ఆటో యూనియన్ అధ్యక్షుడు పామర్. బాలాజీ, కార్యదర్శి దనసరి. సంపత్, జనరల్ సెక్రెటరీ రాచకొండ. సంజీవరావు, యూత్ ప్రెసిడెంట్ తులసీరామ్, సతీష్, స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు దొంతు. ప్రసాద్, వేల్పుల. శివకృష్ణ, సత్తిరాజు, సి.పి.ఎం. పార్టీ మండల కార్యదర్శి మచ్చ. రామారావు, డ్రైవర్స్ అండ్ ఓనర్స్ పాల్గొన్నారు.





# మంథనిలో కోతుల బెడద

## బెంబేలెత్తుతున్న ప్రజలు



**మన సాక్షి గొంతుక/మంథని/మార్చి 31**

మంథనిలో కోతుల బెడదతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఏ వాడలో చూసినా వందల సంఖ్యలో కోతులు సంచరిస్తున్నాయి. గత మున్సిపల్ ఎన్నికల సమయంలో మంథనిలో కోతుల బెడద లేకుండా చూడాలని పాలకులను ప్రజలు వేడుకున్నారు. గతంలో మంథనిలో ఎవరి ఇండ్లలో వారు కూరగాయలు పండించుకునేవారు. గత పది సంవత్సరాలుగా కోతుల బెడద ప్రారంభం అయినప్పటి ఏ ఒక్కరూ కూరగాయలు పండించుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రజలను మానసికంగానే కాకుండా శారీరకంగా కూడా ఎంతో ఇబ్బందికి గురి చేస్తున్న కోతలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన మున్సిపల్ అధికారులు, పాలకులు ఏమాత్రం చర్యలు చేపట్టకపోవడం మూలంగా ప్రజల్లో అసహనం నెలకొంటుంది. ప్రతిరోజు ఎక్కడో ఒక చోట ప్రజలపై దాడి చేస్తూ తీవ్రంగా గాయపరుస్తున్న సంఘటనలు ప్రతినిత్యం చోటు చేసుకుంటున్నాయి. గత మున్సిపల్ ఎన్నికల్లో సమయంలో అన్ని పార్టీలకు చెందిన నాయకులు, పోటీ చేసిన కౌన్సిలర్లు ఎన్నికల్లో మేము గెలిస్తే తప్పకుండా ప్రజలకు కోతుల వెళ్లకుండా చేస్తామని వాగ్దానాలు చేశారు. ఆ తర్వాత ఒక కొండెంగను తీసుకొని వచ్చి కోతులనుతరిమి వేయాలని ఎంతో ప్రయత్నం చేశారు. ఆ తర్వాత కోతుల గుంపులను చూసిన కొండెంగ పలాయనం చిత్తగించింది. ప్రస్తుతం మంథని మున్సిపాలిటీలో కొత్తగా పాగా వేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కోతుల బెడద పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఒక మంథని గ్రామం అనే కాకుండా ప్రస్తుతం అన్ని గ్రామాల్లోనూ ప్రజలు కోతుల దాడులకు గురవుతున్నారు. మంథని ప్రాంతానికి సమీపంలో ఉన్న దట్టమైన అడవుల్లో ఈ కోతులను వదిలిపెట్టడానికి సౌకర్యం ఉన్న పాలకుల నిర్లక్ష్యం మూలంగా ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. దారి పొంటి పోతున్న వారిపై కూడా కోతులు గుంపులుగా వచ్చి తీవ్రంగా గాయపరిచి ఆసుపత్రిలో పాలు చేసిన సంఘటనలు కూడా ప్రతిరోజు జరుగుతూనే ఉన్నాయి. కోతుల బెడదనుండి ప్రజలను కాపాడడానికి ఎన్నో మార్గాలు ఉన్నా సంబంధిత అధికారులు ఈ విషయమై ఎలాంటి దృష్టి పెట్టకపోవడం పై ప్రజల నుండి తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# విజేత ఫౌండేషన్ అధ్వర్యంలో నిరుపేద ముస్లింలకు రంజాన్ కిట్స్ పంపిణీ

**మన సాక్షి గొంతుక /ఖమ్మం జిల్లా**

పవిత్ర రంజాన్ మాసం ఎంతో పుణ్యాల మాసమని విజేత ఫౌండేషన్ అధినేత్రి ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణాధికారి వేల్పుల విజేత అన్నారు.పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో అర్హులైన 65 మంది నిరుపేద ముస్లింలకు విజేత ఫౌండేషన్ అధినేత్రి ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణాధికారి వేల్పుల విజేత ఆధ్వర్యంలో రంజాన్ కీట్స్ పంపిణీ చేశారు.ఈసందర్భంగా వేల్పుల విజేత మాట్లాడుతూ రంజాన్ మాసంలో జకాత్ ఫిత్రా రూపంలో దానధర్మాలు చేసే ప్రత్యేక మాసమని అందుకే ఈ రంజాన్ మాసాన్ని ఈద్-ఉల్-ఫితర్ అంటారని



ఆమె అన్నారు.నిరుపేద ముస్లింలకు రంజాన్ పర్వదినోత్సవం రోజున సేమియా భోజన సదుపాయాలకు సంబంధించిన నిత్యావసరాల వస్తువులు బియ్యం సేమియా డ్రై ఫ్రూట్స్ పంచదార ఆనియన్స్ డాల్డా రిఫైండ్ ఆయిల్ వెయ్యి రూపాయల విలువ గల ఒక్కో కిట్ పండుగ సామాగ్రిని 65 మంది నిరుపేద ముస్లిం మహిళలకు అందించడం తన అదృష్టంగా భావిస్తున్నారని ఆమె అన్నారు. ప్రతి రంజాన్ పర్వ దినోత్సవం రోజున నిరుపేద ముస్లింలకు తనవంతుగా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తానని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసిన జర్నలిస్ట్ జానీపాషాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.అనంతరం కిట్స్ అందుకున్న నిరుపేద ముస్లిం మహిళలు వేల్పుల విజేతకు ధన్యవాదాలు తెలిపారు.

# కోటి తలంబ్రాల దీక్షలో 100కు పైగా పాల్గొన్న భక్తులు





## రామభక్తిని చాటుకున్న చాంద్ ఖానా మక్త గ్రామస్తులు



**మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 31**

ప్రతి గ్రామంలోనూ,ప్రతి వాడలోను ఓ యజ్ఞంలా సాగుతున్న భద్రాచల గోటి తలంబ్రాల కార్యక్రమం ఆదివారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో వర్గల్ మండలం చాంద్ ఖానా మక్త (మక్త మైలారం)లో అద్భుతంగా నిర్వహించారు. గ్రామం నలుమూలల నుండి 100కు పైగా భక్తులు చిన్న, పెద్ద,కుల,మతాలకు అతీతంగా గోటి తలంబ్రాల కార్యక్రమంలో పాల్గొన్నారు. సంస్థ వ్యవస్థాపక,అధ్యక్షులు రామకోటి రామరాజు గారు అందరిచే 2గంటల పాటు రామనామ స్మరణ చేపించి గోటితో ఓడ్లను ఒలిపించి తలంబ్రాలుగా తయారు చేయించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు మాట్లాడుతూ మా గ్రామానికి భద్రాచల తలంబ్రాలు రావడం ఆనందంగా ఉందన్నారు. మేము గోటితో ఒలిచిన ఈ తలంబ్రాలే భద్రాచల సీతారాములకు కల్యాణానికి ఉపయోగించడం మా అదృష్టం అన్నారు. ఇలాంటి అవకాశాన్ని కలిగించిన రామకోటి రామరాజు అతని చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోఘమని గ్రామ ప్రముఖులు అందరు శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సజ్జనిత భిక్షపతిరెడ్డి,మాజీ సర్పంచ్ నీలకంటయ్య,కోఆపరేటివ్ పిఎసిఎస్ డైరెక్టర్ పద్మారెడ్డి,నారమైన బాబు, కృష్ణ,సత్తయ్య,సత్తయ్య, అశోక్,డీలర్ లావణ్య,వార్డు మెంబర్స్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ రామగుండం టీం ఆధ్వర్యంలో వి.హెచ్.ఆర్ ఫౌండర్ హరీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

## రక్తదానం తో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/రామగుండం:**

వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాల్లహరీష్ రెడ్డి జన్మదిన వేడుకలు రామగుండం టీం సభ్యులు ఘనంగా నిర్వహించారు. హరీష్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా తెలంగాణ ఉద్యమకారుడు కీర్తిశేషులు అబ్బోజురాంబాబు కుమారుని ఉన్నత చదువుల నిమిత్తం ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా వార్షిక ఫీజు 30 వేలను హరీష్ రెడ్డి తండ్రి వ్యాల్లరాంరెడ్డి చేతుల మీదుగా రాంబాబు కుటుంబానికి ఆ మొత్తాన్ని అందించారు.అలాగే 33వ డివిజన్ అంగన్వాడి సెంటర్లో ఎయిర్ కూలర్ ని,32 వ డివిజన్,మరియు 18 వ డివిజన్ లో ఎయిర్ కూలర్ తో పాటు చిన్నారులకు చైర్స్ ను వితరణ చేశారు.దానితో పాటుగా గోదావరిఖని ప్రభుత్వ వైద్యశాలలో రోగుల కోసం అన్నదాన కార్యక్రమం, అలాగే రక్త దానం శిబిరం నిర్వహించారు.రక్తదాన శిబిరంలో వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ రామగుండం టీం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానాన్ని చేశారు.ఈ కార్యక్రమంలో వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ రామగుండం టీం సభ్యులతో పాటు హరీష్ రెడ్డి తండ్రి వాళ్ళ రాంరెడ్డి, మరియు జగిత్యాల జిల్లా ముంజంపల్లి టీం సభ్యులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, గజ్వేల్ పోలీసుల దాడి





## నగదు మొబైల్ ఫోన్లు స్వాధీనం

**మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 31**


పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ %ఌ% గజ్వేల్ పోలీసుల దాడి 23,860/- రూపాయలు,10 మొబైల్ ఫోన్లు,స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసిన గజ్వేల్ పోలీసులు గజ్వేల్ పట్టణంలో తోట చంద్రశేఖర్ తండ్రి జగదీష్ వారి ఇంటిలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది గజ్వేల్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి పదిమందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 23,860/- రూపాయలు,10 మొబైల్ ఫోన్లు,పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు.పై సంఘటన పై గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు,మాట్లాడుతూ బహిరంగ ప్రదేశంలో కానీ ఇళ్లల్లో గానీ పేకాట ఆడితే సమాచారం అందించాలని కోరారు జూదం పేకాట ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక,పిడిఎస్ రైస్,అక్రమ రవాణా చేసిన మరియు పేకాట,జూదం,గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 871266445, 8712667446,8712667447,నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

పేకాట ఆడిన వారి వివరాలు 1,టి రాజేందర్, గ్రామం వట్టిపల్లి.2,ఏ సంపత్ రెడ్డి,గ్రామం ధర్మారెడ్డి పల్లి.3,కే జగన్మోహన్ రెడ్డి,4,ఎన్.మనోజ్ కుమార్,5,జి విజయ్,6 ఆర్ బిక్షపతి,7,పి కనకరాజు,8,ఎస్ నరేష్, 9,సిహెచ్ వీరబాబు,10,టి ప్రేమ్ కుమార్,అందరి నివాసం గజ్వేల్ పట్టణం ఈ సమాచారం కమిషనర్ కార్యాలయం నుండి జారీ చేయనైనది.

# రైతులపై కెసిఆర్‌ది కపట ప్రేమ

## బచ్చన్నపేట మండల ఇన్చార్జ్ నూకల బాల్రెడ్డి

**మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నూకల బాల్రెడ్డి మీడియా ద్వారా మాట్లాడుతూ.రైతులపై కపట ప్రేమ చూపించి తమ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని బిఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన పంట పొలాల బాట బాటపై ఘాటుగా స్పందించారు. గత పది సంవత్సరాల కాలంలో రైతులను దోచుకున్నది బిఆర్ఎస్ పార్టీ నేతలే అని ఆయన విమర్శించారు. . మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల కాలంలో వ్యవసాయాన్ని నిర్వీర్యం చేశారనీ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడంతోనే రైతులు ఆనందంగా ఉన్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఅర్ స్థాపించుకున్న బిఆర్ఎస్ పార్టీలోనే కరువు ఏర్పడిందనీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పటిష్టంగా అమలు చేస్తున్నామని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సుమారు 14 స్థానాలను కైవసం చేసుకుంటుందని అన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారని, ఈ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుస్తారని అన్నారు.

# వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి వినతి పత్రం అందజేసిన వడ్డెర సంఘం నాయకులు

**మన సాక్షి గొంతుక /పెద్దవంగర మార్చ్ 31**



తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వడ్డెర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు తదనంతరం పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు పల్లపు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వెల్లడించి ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశంలో 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర కులాన్ని మర్చిపోవడంపై అసంతృప్తి చెందిన వడ్డెర కులస్తులంతా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్రంలోని 119 మంది ఎమ్మెల్యే మంత్రులకు వినతి పత్రాలు అందిస్తున్నామన్నారు.పార్టీలు మారుతున్నాయి,పాలకులు మారుతున్నారు వడ్డెర్ల జీవితాలు మాత్రం మారడం లేదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వడ్డెర కులాన్ని ఎస్టీలో చేర్చుతామని బహిరంగ సభలో ప్రకటించారు.తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడ్డాక అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ కి వడ్డెర కులాన్ని ఎస్టిలో చేర్చాలని వడ్డెర సంఘం నాయకులు పలు సార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది మరియు అనేక మర్లు కలెక్టర్ ఆఫీసులు అసెంబ్లీ ముట్టడి చేసినారు అయినా ఫలితం లేకుండా పోయింధి.కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు కేటాయిస్తామని మరియు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలుమార్లు రాహుల్ గాంధీ వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని బహిరంగ సభలో ప్రకటించారు. ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వడ్డెర్లను ఎస్టిలో చేర్చాలని అనేక సందర్భాల్లోప్రస్తావించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వడ్డెర జీవితాలు మారుతాయని కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెరులు అండగా ఉండి ఓట్లు వేసి గెలిపించారు ఏదేమైనప్పటికీ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు లేనియెడల రానున్న పార్లమెంట్ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర కులాస్తులంతా నామినేషన్ వేయడానికి సిద్ధమవుతామని మీడియాకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలోపెద్దవంగర మండల అధ్యక్షుడు ఎల్లయ్య ఉపాధ్యక్షుడు కుంచాం సమ్మయ్య,తొర్రూరు మండల అధ్యక్షుడు శివరాత్రి సంతోష్ యూత్ అధ్యక్షుడు కుంచం రవి,వేముల రాజశేఖర్,ఆలకుంట్ల కొమురయ్య,శివరాత్రి జయన్న,శివరాత్రి సంపతి,రాపోలు యాకన్న ఓర్సు ఎల్లయ్య,శివరాత్రి ఉప్పలయ్య,శివరాత్రి యాకన్న,చిన్న వంగర యూత్ అధ్యక్షుడు విష్ణు,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి......అండగా నేనుంటా

- మాజీ సీఎం కేసీఆర్
- రైతన్నలు ఏడుస్తుంటే ఢిల్లీలో రేవంత్ షికార్లు
- లక్షల ఏకరాలలో పంట ఎండినా పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్
- జనగామ జిల్లాలో ఎండిన పంట లను పరిశీలించిన కెసిఆర్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

అన్నదాతకు అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పొలంబాట పట్టారు.రైతుకు బాసటగా నిలిచేందుకు,కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు జనగామ,సూర్యాపేట,నల్లగొండ జిల్లాల పర్యటన లో భాగంగా ఆదివారం ఉదయం జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధరావత్‌తండా లో పర్యటించారు.ధరావత్ తండాలో ఎండిన వరి పంట పొలాలను మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత కెసిఆర్ తో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,సత్యవతి రాథోడ్,శ్రీనివాస్ గౌడ్,జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,బండ ప్రకాష్,ఎమ్మెల్సీ రవీందర్ రావు, క్యామ మల్లేశం తదితరులు కలిసి ఎండిన పంటలను పరిశీలించి రైతులు బానోతు వీర నాయక్,మాలోతు లక్ష్మణ్,గుగులోతు రాజమ్మ, ఆంబోతు సత్తమ్మ పుల్సోతు ధరమ్ సింగ్ లతో ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆంబోతు సత్తమ్మ మాట్లాడుతూ 8 ఎకరాల వరి వేశానని సాగునీరు అందక ఆరు ఎకరాల పంట ఎండిపోయిందని గతంలో నాలుగు బోర్లు వేసి నష్ట పోయామని ఇప్పుడు పంట చేతికి వస్తుందనుకుంటే ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.తమ కూతురి పెండ్లి చేద్దామనుకున్నామని ఇలాంటి నష్టం ఎదురైందని మీరే ఆదుకోవాలని మీ ప్రభుత్వంలోనే సాగునీరు వచ్చిందని అన్నారు.దీంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందిస్తూ పంట ఎండిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని తక్షణమే ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా రైతుల పక్షాన ఉండి పోరాడుతానని రైతులు అధైర్య పడద్దని అండగా ఉంటానని భరోసానిచ్చారు.అదే విధంగా ఆంబోతు సత్తమ్మ కుమార్తె వివాహానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించేందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ కు సూచించారు.ఎండిన పంటను పరిశీలించి రైతుల గోడును వినడం జరిగింది కానీ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉందని మాట్లాడలేక పోతున్నానని కెసిఆర్ అన్నారు.ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ రైతులకు అన్ని విధాల పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.తమది రైతు ప్రభుత్వమని,అందుకే తమ ప్రభుత్వంలో రైతులందరూ రారాజుల బతికారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో మళ్లీ రైతుల బతుకులు మొదటి కొచ్చాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు కెసిఆర్.రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో పంటలు ఎండి రైతన్న కన్నీళ్లు పెడుతుంటే.. కనీసం చీమ కుట్టినట్టయినా ఈ కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదంటూ మండి పడ్డారు..రైతులు ఏడుస్తుంటే ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతూ.. రాజకీయాలలో బిజీగా ఉన్న దుర్మార్గపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ గులాబీ బాస్ ధ్వజమెత్తారు.అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను



మోసం చేసిందన్నారు.. ఎద్దు ఏడ్చిన రాజ్యం%ొ%రైతు కన్నీరు పెట్టిన రాష్ట్రం ఎన్నిటిక అభివృద్ధి చెందలేదన్నారు.. రైతుల ఉసురు రేవంత్ సర్కార్ కు తగులుతుందని అన్నారు కెసిఆర్..పార్టీ పరంగా రైతన్నలను ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు..

## అడుగడుగన బ్రహ్మరథం పట్టిన బిఆర్ఎస్ కార్యకర్తలు.....

ఇది ఇలా ఉంటే నేటి ఉదయం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి బస్సులో రోడ్డు మార్గాన జనగామ జిల్లాకు బయల్దేరిన కేసీఆర్‌కు...అడుగడుగా ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు.బీఆర్ఎస్ అధినేతకు జనగామ,స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కార్యకర్తలు,ధరావత్‌తండా వాసులు ఘనస్వాగతం పలికారు.కేసీఆర్ వెంట ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్,శ్రీనివాస్ గౌడ్,జగదీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ 100 రోజుల పాలనలో 200 మంది రైతులు ఆత్మహత్యలా.....


## అనతికాలంలోనే ఇంతర దుర్భర పరిస్థితి వస్తదని అనుకోలేదు:కేసీఆర్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ/సూర్యాపేట:**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు బ్రహ్మాండంగా పంటలను సాగుచేసుకున్నారని,కానీ అనతికాలంలోనే ఇంతర దుర్భర పరిస్థితి వస్తదని అనుకోలేదని బీఆర్ఎస్ అధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం జనగామ,సూర్యాపేట జిల్లాల్లోని వివిధ మండలాల్లో పర్యటించిన అనంతరం సూర్యాపేటలో ప్రెస్‌మీట్ నిర్వహించిన ఆయన రైతుల దుస్థితి చూస్తే చాలా బాధగా అనిపించిందని అన్నారు.2014లో బీఆర్ఎస్ అధికారంలోకి రాక ముందు రాష్ట్రంలో ఏటా 30 నుండి 40 లక్షల టన్నుల ధాన్యం కూడా ఉత్పత్తి అయ్యేది కాదు.కానీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి ఏకంగా 3 కోట్ల టన్నులు దాటింది.ప్రభుత్వం రైతు సంక్షేమ విధానాలతో ఉత్పత్తి అధికమై పంజాబ్‌కే పోటీగా నిలిచింది.అంతేకాదు అనతికాలంలోనే దేశంలోనే అగ్రస్థానానికి దూసుకుపోయింది. ఇది కట్టుకథ కాదు,పిట్టకథ కాదు, వాస్తవం.మరి ఇంత సుభిక్షంగా ఉన్న రాష్ట్రం పరిస్థితి ఇప్పుడు ఇంత అధ్వాన్నంగా మారడానికి కారణం ఎవరు..? లోపం ఎక్కడున్నది..? ఈ విషయంపై ప్రజలతోపాటు జర్నలిస్టు మిత్రులు కూడా బాగా ఆలోచన చేయాలి' అని కేసీఆర్ సూచించారు.'కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంత తొందరగా కేవలం 100 రోజులలోపే రైతులకు ఇంత దుర్భర పరిస్థితి వస్తదని అనుకోలే. కేవలం 100 రోజుల పరిపాలనలో 200 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నరు. మేం రైతులకు అన్ని ఏర్పాట్లు చేసి పెట్టినా ఈ దుస్థితి ఎందుకొచ్చింది..? దేశంలోనే ఉత్పత్తిలో నంబర్ వన్ స్థాయికి ఎదిగిన రాష్ట్రం అనతికాలంలో ఈ స్థాయికి ఎందుకు దిగజారింది. మిషన్ భగీరథ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇంటికో నల్లా పెట్టి నీళ్లు ఇచ్చిన రాష్ట్రంలో తాగునీటికి కరువు ఎందుకొచ్చినట్టు..? మా టైమ్‌లో బ్రహ్మాండంగా తాగునీటి సరఫరా జరిగింది. ఎక్కడా నీళ్ల ట్యాంకర్లు కనపడలే. ఏ ఆడ బిడ్డ కూడా వీధుల్లో బింద పట్టుకుని కనపడలే. కానీ ఇప్పుడు హైదరాబాద్ నగరంలో కూడా ట్యాంకర్లతో నీళ్లు సరఫరా చేసే దుస్థితి ఎందుకొచ్చింది..?' అని కేసీఆర్ ప్రశ్నించారు.



## గ్రూప్స్ పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం




**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

గ్రూప్-1,2,3,4,ఎస్ఎస్,ఎస్.సి, ఆర్ఆర్ బి,ఎస్ ఐ కానిస్టేబుల్ తదితర కేంద్ర రాష్ట్ర స్థాయి ఉద్యోగాల కోసం టిఎస్ఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఫౌండేషన్ కోర్సు ద్వారా మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని

జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి దయానంద రాణి తెలిపారు.ఏప్రిల్ 10 వరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ కో-ఎడ్యుకేషన్, ధర్మకంచ,జనగామ నందు అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందన్నారు.అభ్యర్థులకు డిగ్రీలో వచ్చినమార్కులు,మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు.ఎంపికైన అభ్యర్థులకు రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఉంటుందన్నారు.డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు తమ కుల, ఆదాయం,పదో తరగతి,డిగ్రీ,ఆధార్ కార్డు,పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో స్పాట్ అడ్మిషన్లకు రావాలన్నారు.పూర్తి వివరాలకు ఫోన్ 9848503644,7093597488 నంబరు లలో సంప్రదించాలన్నారు.

## స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ ని ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం





**మన సాక్షి గొంతుక /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి**

చర్ల మండలంలో స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలలకు సంబంధించి అర్హులైన వారందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని. చర్ల మండల జర్నలిస్టులతో తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందని గుర్తుచేసుకున్నారు.అందరి సహకారంతోఎమ్మెల్యే హెూదా దక్కించుకున్న చుకున్నప్పటికీ చర్ల మండల జర్నలిస్టుల సహాయ,సహకారాలు మరువలేనివని అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సాధించేందుకు అందరూ సహకరించాలని కోరారు.అనంతరం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును స్వేచ్ఛ క్లబ్ జర్నలిస్టులంతా ఘనంగా సత్కరించారు. తెల్లం అనంతరం కమిటీకిఅభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎంజేయు జిల్లా అధ్యక్షులు. ఎస్ రామలింగేశ్వర రావు. ఉపాధ్యక్షులు నరేష్. స్వేచ్ఛనూతన కమిటీ సభ్యులు. నమస్తే తెలంగాణ లక్ష్మీనారాయణ. చార్మినార్ ప్రవీణ్. ప్రజా గొంతుక సుదర్శన చారి. షణ్ముఖ వెలుగు రమణ. కానుక సతీష్. ప్రజా క్రాంతి అశోక్. అక్షర విజేత నాగేశ్వరరావు. నిర్భయ వార్త సత్యనారాయణ. బీఎస్పీ జిల్లా ఇన్చార్జ్. తడికల శివకుమార్. తదితర పాత్రికేయ మిత్రులు రాజకీయ నాయకులు. పాల్గొన్నారు.

## భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేటబువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి ని ప్రకటించిన సందర్భంలో బచ్చన్నపేట మండల యువ నాయకులు నల్ల అశోక్ కుమార్, గంగరబోయిన మహెందర్, బంధారం క్రాంతి కుమార్, కర్రె నరేష్ లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ భువనగిరి నియోజకవర్గం లోక్ సభ స్థానం ఎన్నికల్లో భారీ మెజార్టీ లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.అనంతరం గంగరబోయిన మహెందర్ కోడలు వివాహానికి లోక్‌సభ పార్లమెంట్ అభ్యర్థి చామాల కిరణ్ కుమార్ రెడ్డికివివాహ పత్రిక అందించి వివాహానికి వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించగలరని ఆహ్వానించారు.




# బిగ్ స్కెచ్!

- బీసీలు, ముస్లింలపైనే టీడీపీ ఫోకస్
- బొల్లాపల్లి మండలమే కీలకం.. ముస్లిం కోటలో జాగ్రత్తలు
- వైసీపీకి మెజార్టీకి గండి కొట్టేయత్నం
- పసుపు సైన్యం అప్రమత్తం
- వ్యూహ ప్రతివ్యూహాల రచనలో తెలుగు దండు నిమగ్నం

పల్నాడు జిల్లా వినుకొండ అసెంబ్లీ బరిలో నిలిచిన ఇరుపార్టీల అభ్యర్థులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, టీడీపీ అభ్యర్థి జీవీ ఆంజనేయులు పోటాపోటీగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. అయితే.. 2019 ఎన్నికల్లో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా టీడీపీ అభ్యర్థి ఆంజనేయులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వైసీపీకి మెజార్టీ ఉండే బొల్లాపల్లి మండలం పై టీడీపీ నేతలు ఫోకస్ పెట్టారు. గత ఎన్నికల్లో బొల్లాపల్లి మండలంలో వైసీపీకి 8697 ఓట్ల మెజార్టీ వచ్చింది. మండలంలో 52,377 మంది ఓటర్లు ఉండగా అందులో సుమారు 16,500 వరకు సుగాలీ ఓటర్లు ఉన్నారు. తొలి నుంచి కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్న బొల్లాపల్లి మండల ఓటర్లు వైసీపీకి మారారు.

### ఓటర్ల.. రూటే సపరేటు

మండలంలో ఇరు పార్టీలకు చెందిన నాయకులను ఓటర్లు డమ్మీలు గా చూస్తారు. అక్కడ మండల నాయకుల ప్రభావం ఏమాత్రం ఉండదు. అదేవిధంగా నాయకుల మాటలు నమ్మి ఓట్లు వేసే పరిస్థితి ఉండదు. అక్కడ ఓటర్లే నాయకులు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావుకు ఈ మండలం పై ఎంతో కొంత పట్టు ఉంది. ఆయన ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులతో సత్సంబంధాలు నేటికీ ఉన్నాయి. గతంలో వైసీపీకి వచ్చిన మెజార్టీని పూర్తిస్థాయిలో తగ్గించడమే కాకుండా ఎంతో కొంత టీడీపీకి మెజార్టీ వచ్చేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. బొల్లాపల్లి మండలాన్ని అదుపులోకి తెచ్చుకుంటే టీడీపీ విజయం నల్లేరు మీద నడకగా ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు.

### ముస్లిం ఓటర్లు 13వేలు

అదేవిధంగా వినుకొండ పట్టణంలో 45,785 మంది ఓటర్లు ఉండగా అందులో ముస్లిం ఓటర్లు సుమారు 13 వేల వరకు ఉన్నారు. బీజేపీతో టీడీపీ పొత్తు పెట్టుకున్న నేపథ్యంలో ముస్లిం ఓటర్లు దూరం అవ్వకుండా స్థానిక టీడీపీ నేతలు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. పట్టణంలోని ముస్లిం ఓటర్లు కూడా అధికంగా వైసీపీకే మొగ్గు చూపిస్తుంటారు. టీడీపీ వైపు ఉండే ఓటర్లు జారిపోకుండా ఉంటే చాలు అన్నట్లు టీడీపీ నాయకులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ బాధ్యతలను కూడా మాజీ ఎమ్మెల్యే మల్లికార్జునరావు స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు అంటున్నారు. టీడీపీ అభ్యర్థి ఆంజనేయులు విజయాన్ని ఈసారి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ఆ పార్టీ నాయకులు పకడ్బందీగా ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తుంది.

# జగన్ పాలనలో ఏపీ దివాలా



- ప్రతి రోజూ అప్పులే..
- జీతాలకు, పెన్షన్లకు డబ్బుల్లేని దుస్థితి
- రూపాయి ఇచ్చి వంద దోచేస్తున్న జగన్
- అవినీతి పాలన అంతానికి కూటమి
- రాజంపేటలో బీజేపీ అభ్యర్థి, మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి

రాజాంపేట : జగన్ పాలనలో రాష్ట్రం పూర్తిగా దివాళా తీసిందని మాజీ సీఎం, రాజంపేట బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఆదివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా కలికిరిలో పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతినెలా ఆర్‌బీఐ, కేంద్రం నుంచి రుణాలు తీసుకోకపోతే రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించే పరిస్థితి లేదన్నారు. అవినీతిని రూపుమాపడానికే 2014 తర్వాత మళ్లీ ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు రాజకీయాన్ని వ్యాపారంగా మార్చుకున్నారని ఆరోపించారు. దోచుకున్నది కొంచెం ప్రజలకు పంచి మళ్లీ అధికారం చేపట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఓటర్లు చాలా తెలివైనవాళ్లని డబ్బులకు లొంగి ఓట్లు వేసే పరిస్థితులు లేవన్నారు.

### వైసీపీకి గుణపాఠం తప్పది

రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసమే టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడిందని కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈసారి కచ్చితంగా వైసీపీకి ప్రజలు గుణపాఠం చెబుతారని తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి ఓ చిన్నస్థాయి గుత్తేదారని, రాజకీయాల్లో సంపాదనే ధ్యేయంగా పని చేస్తున్నారని విమర్శించారు. తిరుపతిలో జరిగిన ఉప ఎన్నికల్లో దొంగ ఓట్ల వ్యవహారంపై సీబీఐ విచారణకు ఆదేశించాలన్నారు. తిరుపతి ఘటన ఈసీకి ఒక ఛాలెంజ్ అంశమన్నారు. ఓటర్లకు సెక్యూరిటీ ఇస్తేనే స్వేచ్ఛగా ఓటు వేసుకునే అవకాశం ఉంటుందన్నారు. రాజంపేట పార్లమెంట్ సీటుతోపాటు దాని పరిధిలోని అన్నీ ఎమ్మెల్యే సీట్లను గెలుచుకోవడానికి అందరి కలిసి కట్టుగా కృషి చేస్తామన్నారు . గడిచిన ఐదేళ్లలో రాజంపేట పార్లమెంట్ సెగ్మెంట్ లో ఎలాంటి అభివృద్ధి జరిగిందో తనకంటే ప్రజలకే బాగా తెలుసన్నారు.

# పెన్షన్ అందకుండా టీడీపీ కుట్ర



- ఈసీకి ఫిర్యాదుతో పంపిణీకి ఆలస్యం
- టీడీపీ రాజకీయ అభ్యంతరాలతో డీఎస్సీ వాయిదా
- అధికారంలోకి రాగానే ఎగ్జామ్
- ఉత్తరాంధ్ర పారిశ్రామిక అభివృద్ధి వైసీపీతోనే..
- మంత్రి బొత్స సత్యనారాయణ

ఏపీలో వాలంటీర్లతో పెన్షన్లను పంపిణీ చేయొద్దంటూ ఈసీ ఆదేశాలు జారీ చేసిన విషయం విధితమే. ఈ అంశంపై మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించారు. పెన్షన్ల పంపిణీపై ఈసీ ఆదేశాలతో లబ్ధిదారులకు ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. రాజకీయ అభ్యంతరాలతో తీసుకునే నిర్ణయం వల్ల పెన్షన్ల పంపిణీ ఆలస్యం అయ్యే అవకాశం ఉందని, ఇప్పటికిప్పుడు బ్యాంకు అకౌంట్లను సరిచేసుకొని నగదు బదిలీ చేయడం సంక్లిష్టమని బొత్స అన్నారు. టీడీపీ రాజకీయ అభ్యంతరాలతో డీఎస్సీ వాయిదా పడడం విచారకరమని, బాధ్యత కలిగిన రాజకీయ పార్టీగా ఈసీ నిర్ణయాన్ని గౌరవిస్తామని బొత్స చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ అమలు చేస్తామని అన్నారు. 14ఏళ్లు ముఖ్యమంత్రి చేసిన చంద్రబాబుకు తన బ్రాండ్ ఒక్కటైన చూపిస్తారా అంటూ బొత్స ప్రశ్నించారు. వైసీపీ హయాంలో చేసిన మంచి పనులు ఎన్నైనా చెప్పగలుగుతాం. చేయని పనులు చెప్పుకుని శిలాఫలకాన్ని క్లెయిమ్ చేసుకునే నాయకుడు చంద్రబాబు అంటూ బొత్స విమర్శించారు. ఉత్తరాంధ్ర పారిశ్రామిక అభివృద్ధి జరిగింది వైఎస్సార్ హయాంలో.. వైసీపీ ప్రభుత్వం అన్నింటిని కొనసాగించిందని బొత్స సత్యనారాయణ అన్నారు.

### లోకేశ్ నాకంటే పోటుగాడా?

చంద్రబాబు, అతని కొడుకు ఎన్నికల కోసమే కూటమి తప్ప ప్రజలకోసం కాదని బొత్స విమర్శించారు. లోకేశ్ కు జెడ్ ప్లస్ కేటగిరికోసం జరుగుతున్న ప్రయత్నం.. కూటమి వెనుక జరుగుతుందేమిటో ప్రజలకు అర్థమైందన్నారు. నేను 15ఏళ్లు మంత్రిగా చేశాను, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేను గన్ మెన్ కూడా తీసుకోలేదు. లోకేశ్ నాకంటే పోటుగాడా? ఎందుకు అంత సెక్యూరిటీ..? అంటూ బొత్స ప్రశ్నించారు. ప్రజాగ్రహానికి గురవుతున్న తరుణంలో చంద్రబాబు కొడుక్కు సెక్యూరిటీ కోసమే కూటమి కట్టారంటూ విమర్శించారు. రావణాసురుడికి పది తలలు వున్నట్టుగానే చంద్రబాబుకు 10 నాలుకలు వున్నాయి. ఒక్కోసారి ఒక్కో నాలుక మడతబెట్టి మాట్లాడేస్తారు. వెయ్యి అబద్దాలు ఆడైన పెళ్లి చేయాలి అంటారు.. ఈ కూటమి కలయిక కూడా అటువంటిదే అంటూ బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిపై బొత్స విమర్శలు చేశారు.

### వాళ్లేమైనా జాతీయ నాయకులా..?

టీడీపీ పోటీపెడుతున్న వలస అభ్యర్థులు ఉత్తరాంధ్రలో పోటీ చేయడానికి వాళ్లేమైనా జాతీయ నాయకులా అంటూ మంత్రి బొత్స ప్రశ్నించారు. లాబీయిస్టులను తెచ్చి ఉత్తరాంధ్రపై రుద్దాలని చూడటం క్షమించరాని నేరం, కూటమి ఆలోచనలను ఉత్తరాంధ్ర ప్రజలు వ్యతిరేకించాలని బొత్స పిలుపునిచ్చారు. ఒకరి మోచేతి కింద నీళ్ళు తాగాలనేది చంద్రబాబు ఆలోచన అయితే.. సొంత విధానాలతో వెళ్ళడం జగన్ అలవాటని బొత్స అన్నారు. ఎన్నికల ప్రచారం ప్రారంభించే ముందే స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఉపసంహరించుకున్నట్టు కూటమి నేతలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ పై తమ విధానం ప్రకటించే వరకు కూటమిని అడ్డుకోవాలని ప్రజలకు బొత్స పిలుపు నిచ్చారు. పిఠాపురం మీటింగ్ లో ఫ్యాన్ కు సౌండ్ ఎక్కువ.. గాలి తక్కువ అంటూ పవన్ కామెంట్స్ పై బొత్స స్పందిస్తూ.. పవన్ తన నిస్సహాయతను ఆయనే బయట పెట్టుకున్నారు. 24సీట్లలో పోటీకూడా చేయలేక పోయాను అనే ఆవేదన పవన్ పరిస్థితికి నిదర్శనం అంటూ బొత్స అన్నారు.

# సాగర్ జలాలతో పాలేరు నింపాలి

## బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా నేతల డిమాండ్



కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం కారణంగా కరువు ఏర్పడిందని, ఎండిపోయిన పాలేరు జలాశయాన్ని ప్రజల తాగు, సాగునీరు అవసరాల కోసం వెంటనే సాగర్ జలాలతో నింపాలని బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం పాలేరు జలాశయాన్ని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వర రావు, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జడ్పీ చైర్మన్ కమల్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, బానోత్ మదన్ లాల్, బానోత్ చంద్రావతి, రైతులు, కార్యకర్తలు సందర్శించారు.

# ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు




- రైతుల నోట్లో మట్టి కొట్టారు
- దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కారు
- రైతు ఆత్మహత్యలు హస్తం పార్టీ పాపమే
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

రాష్ట్రంలోని రైతుల నోట్లో కాంగ్రెస్ ప్రభుత్వం మట్టి కొట్టిందని మాజీ మంత్రి, పెద్దపల్లి లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. 36 గంటల రైతు నిరసన దీక్ష లో భాగంగా ఆదివారం రెండో రోజు శిబిరం వద్ద ఆయన మాట్లాడారు. అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. నాలుగు నెలలు గడిచినా హామీలు అమలు చేయలేకపోయిందన్నారు. డిసెంబర్ 9వ తేదీన రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ రెడ్డి.. ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. రైతుబంధు ద్వారా రైతాంగానికి పంట పెట్టుబడి అందించకపోవడంతో పాటు సాగునీరు కూడా అందించని దుస్థితి ఏర్పడిందన్నారు. దీంతో ఎందరో రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. రైతు ఆత్మహత్యలు కాంగ్రెస్ పార్టీ పాపమే అని, ఇది కాలం తెచ్చిన కరువు కాదని అన్నారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. దీక్షలు మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధుకర్, కోరు కంటి చందర్, మనోహర్ రెడ్డి, రఘువీర్ సింగ్, రాజ్ కుమార్ తో పాటు పెద్ద సంఖ్యలో బారాస నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# పెల్లుబికిన ఆక్రోశం!




## చెలరేగిన పోడు ఘర్షణ

- పోలీసులను ఉరికించి కొట్టిన గిరిజనులు
- పోడు భూముల వివాదమే కారణం
- సీఐతో సహా నలుగురు పోలీసులకు గాయాలు
- ఖమ్మం జిల్లా చంద్రాయపాలెంలో ఘటన

పోడు భూముల వివాదంలో పోలీసులని ఉరికిచ్చి కొట్టిన ఘటన ఖమ్మం జిల్లాలో జరిగింది. ఖమ్మం జిల్లా చంద్రాయపాలెంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోడుభూముల విషయంలో గిరిజన వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. గిరిజనుల దాడిని పోలీసులు అడ్డుకున్నారు. అయితే అడ్డుకున్న పోలీసులపైనే గిరిజనలు దాడికి దిగారు. ఈ క్రమంలో సతత్తుపల్లి సీఐ కిరణ్, నలుగురు సిబ్బదికి గాయాలు అయ్యాయి. సత్తుపల్లి మండలం బుగ్గపాడు శివారులోని చంద్రాయపాలెంలో పోడు భూముల వ్యవహారంలో రెండు గిరిజన వర్గాల మధ్య వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో గిరిజనుల మధ్య జరుగుతున్న ఘర్షణను ఆపేందుకు సత్తుపల్లి నుంచి పోలీసులు చేరుకున్నారు. సత్తుపల్లి సీఐ కిరణ్ ఆధ్వర్యంలో సమస్యని పరిష్కరించడం కోసం ఇరువర్గాలని సమన్వయ పరచడానికి యత్నించారు. ఈ సమన్వయ పరిచే సందర్భంగా గిరిజనుల్లో ఒక వర్గం కర్రలు తీసుకొని పోలీసులపై దాడికి పాల్పడింది. అటవీ ప్రాంతంలోనే గిరిజనులు పెద్ద పెద్ద కర్రలతో సీఐతో పాటు వున్న పోలీసుల అక్కడి నుంచి ఉరికించారు. అంతేకాకుండా.. వారిపై దాడికి పాల్పడ్డారు.

### వెంటపడి తరిమిన గిరిజనులు..

కొంతమంది పోలీసులు అక్కడి నుంచి వెళ్లిపోతుండగా వారి వెంటపడి గిరిజనులు తరుముకుంటూ వెళ్లారు. పెద్ద పెద్ద కర్రలతో గిరిజనులు ఒక్కసారిగా పోలీసుల మీద పడటంతో పోలీసులు పరుగులు పెట్టారు. గిరజనులకు ఎంత చెప్పినా వినకపోవడంతో ఇక పోలీసులు కూడా చేతులెత్తేసారు.. అక్కడి నుంచి పరుగులు పెడుతూ వచ్చారు. వారి మోటార్ బైక్ పై ఎక్కి వెళ్ళిపోతున్న పోలీసులు సివిల్ డ్రెస్ లో ఉన్న పోలీసులను వెంటపడి తరిమి దాడి చేశారు. దీంతో ఏమీ చేయలేని పరిస్థితిలో పోలీసులు మోటార్ బైక్ నుంచి దిగి వారిని గిరిజనులని బ్రతిమిలాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# మిస్టర్ రేవంత్‌రెడ్డి ఖబడ్దార్.. బేషరతుగా క్షమాపణ చెప్పాలి: డీకే అరుణ



మహబూబ్‌నగర్, మార్చి 31

'మిస్టర్ రేవంత్‌రెడ్డి ఖబడ్దార్.. నీ కథేందీ.. నోటికొచ్చిన ట్టు మాట్లాడితే సహించం.. వ్యక్తిగత విమర్శలు మానుకో'.. అని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ హెచ్చరించారు. 'మీ ఇంట్లో ఆడవారిని ఇలానే దొరసాని అని మాట్లాడుతావా?' అని నిలదీశారు. ఆదివారం ఆమె మహబూబ్‌నగర్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు.

'రేవంత్‌రెడ్డి, ను వ్వు సీఎంవా? ఆ మాటలేంది? పార్లమెం ట్ ఎన్నికలకంటే ముందే ప్రభుత్వంపై అభద్రతాభావం మొదలవడంతోపాటు.. నీకు ఓటమి భయం పట్టుకున్నది. నన్ను కిం చపరిచేలా దొరసాని అని మా ట్లాడినందుకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. సీఎం పదవి వచ్చినా నీ తీరు మార్చుకోకపోతే ఎలా? ఇంకా ప్రతిపక్ష నేతగానే మాట్లాడితే ఎలా? కొంచమైనా తెలివి ఉండొ ద్దా? ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తారని అంటున్నావు. ఓటుకు నోటు వ్యవహారం నీకు తెలిసినంతగా ఎవరికీ తెలియదు కదా? ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్ని కోట్లు ఇచ్చి ఓట్లు కొన్నావో చెప్పాలి?అని అరుణ డిమాండ్ చేశారు.

TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక


# అప్పుడు మానససరోవరానికి.. ఇప్పుడు వేరే గ్రహానికి చిరంజీవి

చిరంజీవి 'విశ్వంభర' సినిమాపై అంచనాలు మామూలుగా లేవు. మరో 'జగదేకవీరుడు–అతిలోక సుందరి' స్థాయిలో ఊహించేస్తున్నారు అభిమానులు. దర్శకుడు వశిష్ఠ కూడా పాత్రలను ఎంచుకునే విషయంలో పలు జాగ్రత్తలు కూడా తీసుకుంటున్నాడు. రీసెంట్‌గా కథానాయికగా త్రిషను సెలక్ట్ చేయడంతో ఈ సినిమా అంచనాలు మరింత పెరిగాయి. ఫిల్మ్‌వర్గాల సమాచారం ప్రకారం ఈ సినిమాకు చిరంజీవి పారితోషికం డెబ్భైకోట్ల పైమాటేనట. అలాగే త్రిష కూడా



పన్నెండుకోట్ల పారితోషికం తీసుకుంటున్నట్టు తెలుస్తున్నది. ఈ సినిమాతో దక్షిణభారతదేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకుంటున్న కథానాయికగా త్రిష రికార్డ్ సృష్టించిందని చెప్పుకుంటున్నారు. ఇప్పటివరకూ నయనతారపై ఉన్న రికార్డును త్రిష తిప్పి రాసిందట. ఇదిలావుంటే, 'విశ్వంభర' కథ విషయంలోనూ ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. 'జగదేకవీరుడు–అతిలోకసుందరి'లో హిమాలయాల్లోని మానససరోవరానికి వెళ్లి, అక్కడ్నుంచి మూలికలు తెచ్చి బేబీ షాలినీని కాపాడతాడు చిరంజీవి. అలాగే 'విశ్వంభర'లో దుష్టశక్తులు తన భార్యను వేరే గ్రహానికి తరలించుకుపోతే, ఆ గ్రహానికి వెళ్లి, దుష్టశక్తుల్ని అంతం చేసి తన భార్యను తెచ్చుకుంటాడట చిరంజీవి. 'జగదేకవీరుడు'కి అప్‌డేట్ వెర్షన్‌లా ఈ సినిమా ఉండబోతుందని సమాచారం. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎం.ఎం.కీరవాణి స్వరాలందిస్తున్న విషయం తెలిసిందే.

# అందం – అభినయం – ఆకర్షణ

## పింక్‌లో శ్రీలీల మెరుపులు

శ్రీలీల నెట్టింట క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు ఎలాంటి ఫోటో పోస్ట్ చేసినా క్షణాల్లో వైరల్ అవుతుంది. యంగ్ హీరోల నుంచి స్టార్ హీరోలకు ప్రమోట్ అవ్వడంతో సొగసరి క్రేజ్ రెట్టింపు అయింది. అమ్మడు హాట్ అప్పీరియన్స్ కి తొలి నుంచి దూరమే. సెగలు పుట్టించే భంగిమలు..ఫోటోలకు మాత్రం దూరంగా ఉంటుంది. అలాగని స్కిన్ షోకి దూరంకాదు. ఓ మోతాదు డోస్ లో అలరిస్తుంటుంది. వీలైనంత వరకూ డిజైనర్ దుస్తుల్లో కటౌట్ కి తగ్గ ఎంపికలతోనే హైలైట్ అవుతుంది. ఆమెను తక్కువ అంచనా వేస్తున్నారు.. కానీ..! తాజాగా సొసగరి మరో కొత్త ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా పింక్ వర్ణం దుస్తుల్లో వావ్ అనిపించే లుక్ తో ఆకట్టుకుంటుంది. సొగసరి స్కిన్ టోన్ పై ఈ వర్ణం ఎంతో అందంగా కనిపిస్తుంది. స్కిన్ సైతం రోజ్ బ్యూటీ తలపించేలా మ్యాకప్ అయింది. హెయిర్ కి గోల్డ్ కలర్ టచప్ ఇచ్చింది. చెవులకు ధరించిన రింగులు..అమ్మడి మ్యాకప్ ప్రతీది శ్రీలీలని మరింత అందంగా ఆవిష్కరించాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ఇక ఆ బ్యూటీని ఆకాశానికి ఎత్తకుండా ఆపేది ఎవరు? అమ్మడి అభిమానులంతా తమదైన శైలిలో కామెంట్లు గుప్పిస్తున్నారు. లుక్స్ గార్జియస్.. బ్యూటీఫుల్ ..లవ్ యూ బంగారం అంటూ పొగిడేస్తూ ప్రపోజ్ చేస్తున్నారు.



## వేడి వేడిగా మంచు వడ్డింపు

మంచు వారమ్మాయిగా ఇండస్ట్రీకి పరిచమయిన ముద్దుగుమ్మ మంచు లక్ష్మీ.. ఒక్కో సినిమాతో తన టాలెంట్ ను ప్రూవ్ చేసుకుంటుంది.. విభిన్న పాత్రలను ఎంపిక చేసుకుంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇక సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్ గా ఉంటుందో చెప్పనక్కర్లేదు.. ఈ మధ్య సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ బోల్డ్ నెస్ కు కేరాఫ్ గా మారుతుంది.. రానురాను మరింత హాట్ గా తయారవుతుంది. తాజాగా అదిరిపోయే లుక్ లో కనిపించింది. తెల్లని చీరలో అందాల విందు చేస్తుంది.. ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది.. ప్రస్తుతం అవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మంచు లక్ష్మి మల్టీ టాలెంటెడ్ అన్న విషయం తెలిసిందే.. నటిగా, యాంకర్ గా, నిర్మాత్తగా రానిస్తూ యూత్ కు కనెక్ట్ అవుతుంది.. అంతేకాదు వ్యాపారాల్లోనూ బిజీగా ఉంది.. మరోవైపు సినిమాల్లో అవకాశాల కోసం కూడా తెగ ట్రై చేస్తుంది.. ఈ మధ్య తనలోని మరో కోణాన్ని బయటపెడుతుంది. మంచు లక్ష్మి గ్లామర్ ట్రీట్ లతో రెచ్చిపోతుంది. లక్ష్మీ హాట్ ఫోటో షూట్లు సోషల్ మీడియాని షేక్ చేశాయి.. శారీలో అందంగా ఉంది.. హాట్ లుక్ తో హీటెక్కించే ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంటుంది.. తాజాగా స్టన్నింగ్ స్టిల్స్ ఇచ్చింది ..ప్రస్తుతం మంచు లక్ష్మి ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఇలా ఆమెను చూసి తెల్ల చీరలో ఏమున్నావ్ అంటూ కామెంట్స్ తో నింపేస్తున్నారు నెటిజన్స్.. ఇక సినిమాల విషయానికొస్తే.. ఆది పర్వం అనే సినిమాలో మెయిన్ లీడ్‌గా నటించింది. ఈ అమ్మడు చేతిలో తక్కువ సినిమాలు చేస్తుంది.. ముంబై కు మకామ్ మార్చిన లక్ష్మీ అక్కడ బిజీ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తుంది..ప్రస్తుతం ఓ సినిమాలో మెయిన్ లీడ్‌గా చేస్తుంది. సోషల్ మీడియాలో బిజీ అవుతుంది.



## ఆలియా కడితే చీరకే అందం

అలియాభట్ చీర కట్టిందంటే? ఆ చీరకే వన్నె తెచ్చేస్తుంది. అంతటి అందం ఆమె సొంతం అనడంలో అతిశయోక్తిలేదు. అందుకే అమ్మడు సంప్రదాయ వేడుకల్లో అంతే ట్రెడీషనల్ గా ముస్తాబవుతుంటుంది. ప్రత్యేకమైన ఈవెంట్లకు హాజరైనా చీరలో ప్రత్యేకతను వివిధ రూపాల్లో చాటుతుంది. బాలీవుడ్ లో ఈ టెక్నిక్ తెలిసిన ఏకైన నటి అలియాభట్. చీరలతో ఫోజులిచ్చిన భామలు చాలా మంది ఉంటారు. కానీ ఆ చీర ప్రత్యేక గురించి...దానికో చరిత్ర ఉంటుందని చెప్పగలిగేది మాత్రం అలియాభట్ మాత్రమే. చీరలో అంతటి నేచురాల్టీని కోరుకుంటుంది. తాజాగా మరోసారి అమ్మడు అలాంటి మెరుపులే మెరిపించింది. గత రాత్రి లండన్ హోప్ గాలా 2024ని ఆర్కైవల్ ఈవెంట్ ని అలియాభట్ ఎంతో అద్భుతంగా హోస్ట్ చేసింది. ఆ ఈవెంట్కి భారీ ఎత్తున జనాలు హాజరయ్యారు. సంతోషమంతా తనకే సొంతం అన్నట్లు ఎంతో ఉత్సాహంగా కనిపించింది. అన్నింటిని మించి అమ్మడు ధరించిన చీర మాత్రం ఈవెంట్ కే హైలైట్ గా నిలిచింది. ఈవెంట్ కి వచ్చిన వారంతా అలియా చీర గురించే చర్చించుకున్నారంటే? అతిశయోక్తి కాదు. ఆ చీర ప్రత్యేకత అలాంటిది మరి. అలియా ధరించిన చీర అసామాన్యమైనది. ఆ చీరకు మూడు దశాబ్దాల కాలం నాటి ఓ చరిత్ర ఉందని తాజాగా వెలుగులోకి వస్తుంది. క్రీమ్ కలర్ సారీ అండ్ బ్లౌజ్ లో అలియా ఎంతో అందంగా కనిపించింది. ముఖ్యంగా ఆ చీర డిజైన్ అద్భుతంగా ఉంది. ఆ చీర ప్రత్యేకత గురించి చూస్తే... మూడు దశాబ్దాల క్రితం నాటి డిజైన్ అది. 3500 గంటల పాటు కరింగార్లతో ఆ చీరను తయారు చేయడానికి సమయం పట్టింది. ఈ ఐవరీ ఫ్లవర్ రేషమ్ చీర అనేది సిల్క్ థ్రెడ్‌లను వివిధ రకాల కుట్లుతో ఎంబ్రాయిడరీ వర్క్ తో కూడినది. ఫ్యాబ్రిక్‌లో అద్భుతమైన డైమెన్షన్‌ను ప్రేరేపించడానికి ఎంతో దోహదం చేస్తుంది. ఆ అందానికి అలియా బ్యూటీ తోడయ్యేసరికి మరింత ఆకర్షణీయంగా మారింది.



## గ్రీన్ ఔట్ ఫిట్‌లో మిల్కీ బ్యూటీ

మిల్కీ బ్యూటీ తమన్నా సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు రెండు దశాబ్దాలు అవుతుంది. పుష్కర కాలం పాటు తమన్నా సౌత్ తో పాటు నార్త్ లో కూడా స్టార్ హీరోయిన్ గా వెలుగు వెలిగింది. ఈ మధ్య కాలంలో కాస్త తగ్గినా కూడా ఆమెకు ప్రేక్షకుల్లో ఉన్న ఫాలోయింగ్ మరియు ఫ్యాన్స్ ఆమె పై చూపించే అభిమానం మాత్రం తగ్గలేదు. ఎలా అయితే ఆమె పై జనాల్లో క్రేజ్ తగ్గలేదో.. అలాగే ఆమె అందం కూడా ఏమాత్రం తగ్గలేదు అని ఎప్పటికప్పుడు నిరూపితం అవుతూనే ఉంది. తాజాగా మిల్కీ బ్యూటీ తమన్నా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ ఫోటోలు నెటిజన్స్ కి మతి పోగొడుతున్నాయి. చూపు తిప్పుకోలేక పోతున్నాం అన్నట్లుగా కామెంట్స్ చేస్తున్నారు.రెగ్యులర్ గా మిల్కీ బ్యూటీ తమన్నా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. అయితే ఈసారి అంతకు మించి అన్నట్లుగా తన ఎద సౌందర్యంను ఎత్తు పల్లాలను, నడుము ఒంపు సొంపులను చూపిస్తూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చిన తీరుకు అంతా కూడా అలా చూస్తూ ఉండిపోతున్నారు. గ్రీన్ ఔట్ ఫిట్ లో మిల్కీ బ్యూటీ తమన్నా ను ఇలా చూస్తూ ఉంటే పదేళ్ల క్రితం ఏ స్థాయి జోష్ తో జోరుతో సినిమాలు చేసిందో మళ్లీ ఆ స్థాయిలో యంగ్ హీరోలకు జోడీగా తమన్నా సినిమాలు చేయగలదు అన్నట్టు అనిపిస్తుందని ఫ్యాన్స్ మాట్లాడుకుంటూ ఉన్నారు. 34 ఏళ్ల వయసు లో మిల్కీ బ్యూటీ తమన్నా ఇంత అందంగా కనిపించడం ఆశ్చర్యంగా ఉందని, పాతికేళ్ల పడుచు అమ్మాయి అన్నట్లుగానే మిల్కీ బ్యూటీ ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు



## బ్లూ వేల్‌గా సయీ

బులుగు జిలుగు థై స్లిట్ ఫ్రాక్‌లో గుబులు పుట్టిస్తోంది సయీ మంజ్రేకర్. తాజాగా ఈ బ్యూటీ ఇన్ స్టా వేదికగా షేర్ చేసిన ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. నేటితరంలో స్పీడున్న భామగా సయీ సోషల్ మీడియా డిబేట్లలోకి వస్తోంది. మేజర్ లాంటి పాన్ ఇండియా చిత్రంలో నటించిన సయీకి అంతకుముందు సరైన సక్సెస్ లేదు. ఇప్పటివరకూ అడివి శేష్ మూవీ మేజర్ తన కెరీర్ బెస్ట్ అనడంలో సందేహం లేదు అయితే దబాంగ్ 3తో తన కెరీర్ ఎంత సులువుగా ప్రారంభమైందో సయీ మంజ్రేకర్ తాజా ఇంటర్వ్యూలో గుర్తు చేసుకుంది. తన తండ్రి మహేశ్ మంజ్రేకర్ కారణంగా పరిశ్రమలో తన ఆరంగేట్రం చాలా సులభంగా జరిగిందని సయీ అన్నారు. అంతేకాదు తన తొలి చిత్ర కథానాయకుడు సల్మాన్ ఖాన్‌ను తన రక్షణ వలయం అని పిలవగలిగినందుకు కృతజ్ఞత నిండి ఉందని తెలిపింది. 22 ఏళ్ల సయీ బాలీవుడ్‌లో సల్మాన్ ఖాన్ నటించిన దబాంగ్ 3 (2019)తో అరంగేట్రం చేసింది. అప్పటి నుండి అతడిని తన గురువు మార్గదర్శిగా భావిస్తానని తెలిపింది. అలాగే తన తండ్రి మహేష్ మంజ్రేకర్ తన వృత్తిపరమైన నిర్ణయాలలో ఎప్పుడూ జోక్యం చేసుకోరని తెలిపింది. నాన్న ఒక దర్శకుడిగా నాకు ఉత్తమమైన సలహా ఇస్తాడు. కానీ నా సినిమా చూసిన తర్వాత చాలా నిర్మాణాత్మక విమర్శలు కూడా చేస్తారని వెల్లడించింది.

